Regd. No. H 16 విడిప్రతి 0–30 పై. 29-8-69 శుక్రవారం

మార్పుబడినది:–
షా ఫీ స్టోర్సు
ఫోన్ : 746
నె. 16, వెంకురామానాయుడువిల్డింగ్సు సుబేదారుపేట – నెల్లూరుకు మార్చబడినది. మా ఖాతాదారులు గమనించి మాకు తగు ప్రోత్సాహము నిస్తారని కోరుతున్నాము

జమీన్ రైతు
స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 36

29.8.69 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
BLUE MAX
ఆకాశ
విమానరాకాసులు
రెండో ప్రపంచయుద్ధములోని ఘోరసంఘటన - (కలర్‌చిత్రం)

# తెలంగాణా నాయకుల్లో చీలికలు?

## చెన్నారెడ్డి–లక్ష్మణ్ గారలు జైల్లోనే ఘర్షణపడ్డారా?

## రాష్ట్రపతిఎన్నిక–దొంగకు తేలుగుట్టినట్లున్న కాంగ్రెస్ సభ్యులు!

జైల్లోవున్న డాక్టరు చెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రభృత తెలంగాణా నాయకులందరూ, హైకోర్టు వుత్తరువు మేరకు విడుదలైనారు. ఇంకా హైదరాబాదుకు రాలేదు, ఈరోజు (శుక్రవారం) చేరుతున్నారు. వాళ్ళు హైదరాబాదుకు చేరిన తర్వాత పరిస్థితులు ఏ విధంగా రూపొందబోతాయో ఏమో కాని, ఇప్పుడు మాత్రం ప్రశాంతంగావుంది.

ఇదిట్లా వుండగా ప్రత్యేకరాష్ట్రవాదులైన తెలంగాణా నాయకుల్లో చీలికలు ప్రారంభమైనట్లు, చెన్నారెడ్డి – లక్ష్మణ్ బాపూజీగారలు జైల్లోనే ఘర్షణపడినట్లు నమ్మతగిన ఒక వదంతి వ్యాపించింది.

ఇక కాంగ్రెస్ రంగానికొస్తే– రాష్ట్రపతిఎన్నిక ఫలితానంతరం ఆంధ్రరాజధానిలో ఒక అసాధారణమైన నిస్తబ్ద వాతావరణం గోచరిస్తున్నది. దానికి కారణాలు లేకుండాపోలేదు.

జనవరితర్వాత హైదరాబాదుకుపోని ఈ విలేఖరికి, ఆనగరం ఏ గందరగోళానికి గురికానట్లే కనపించింది. ప్రశాంతంగావుంది. ప్రజలూ తమ వ్యాపాటుల్లో నిమగ్నులైవున్నట్లే కనపడింది. హోటళ్ళు బజారులు అన్నీ మామూలుగానే కళకళలాడుతున్నాయి. అయితే విశ్వవిద్యాలయంలో ఏ వుపద్రవం వచ్చిపడుతుందోననే భయం పోలుమాత్రం ప్రతిఒక్కరినీ పీడిస్తున్నట్లే వుంది. బయటనుండి రాజధానికి రోడ్డుమీద ప్రయాణించేవారికిమాత్రం నలుగురు గుమిగూడినదృశ్యం భయాన్ని కలిగిస్తున్నది. మేము ప్రయాణిస్తుంటే ఒకచోట టెలిఫోన్‌శాఖకు చెందినవారు పదిమంది రోడ్డుమీద పని చేస్తున్నారు. ఆ గుంపును దూరాన్నే చూచిన ఈ ప్రయాణీకుడికి అనుమానం కలిగింది. అట్లనే ఇంకొంత దూరం పోయినతర్వాత, రాజకీయాలలో పెద్దివున్నవ్యక్తి వున్నట్లున్నారు, కారు ఆగిపి, ఒక తూముమీద కూర్చొని ట్రాన్సిస్టర్ పెట్టుకొని, వార్తలు వింటున్నారు;



అర్థికశాఖ దొరికితే
ఢిల్లీకి ప్రయాణం?

ఆయనవట్లా యిరవై మువ్వయిమంది చేరివున్నారు; ఇంకేముంది, ఆ దృశ్యం చూచేటప్పటికి, గుండె కొట్టుకున్నది; తెలంగాణీయులు ఆకారును నిలిపేశారనుకున్నాను. మరికొంతదూరం సాగిన తర్వాత హైదరాబాదునుండి విజయవాడకు కాబోలు వస్తుండిన ఒక కారు డ్రైవరు మమ్మల్ని ఆపి, రోడ్డుమీద ఎవరు అడ్డగించడంలేదుగదా అని అడిగాడు. ఈ విధంగావుంది పరిస్థితి. నగరంలోని ఆంధ్రవాసుల్లోకూడా ఈ అనిశ్చితస్థితి ద్యోతకమవుతున్నది.

కాని తెలంగాణా వుద్యమం నిర్వీర్యమైపోయినట్లేనని చెక్కు మంది భావిస్తున్నారు. చెన్నారెడ్డి వగైరా–వద్ది మరలా ప్రేరేపించినా, ఆ వుధృతం ఇక రాబోదనే నమ్మకంకూడా హైదరాబాదు నగరవాసుల్లో వుంది. ఒక తెలంగాణా అధికారితో మాట్లాడుతుంటే, ఆయనకూడా అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఆ గందరగోళవు పరిస్థితి ఇక రాబోదనే తాము భావిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రులు తమను దోపిడి చేస్తున్నారనే అభిప్రాయం మాత్రం తెలంగాణాప్రజల్లో గాఢంగావుందని; ఎక్కడ దోపిడిచేశారు, ఏమి దోపిడి చేశారు అని ప్రశ్నిస్తేమాత్రం వారు సమాధానంచెప్పలేరని; ఒకఅవ్యక్తమైన, మూఢమైన అసంతృప్తిమాత్రం వారిలోవుంది; అది తెలంగాణా నాయకులు కల్పించిన అసంతృప్తిగా వుండవచ్చునుకూడా ఆ అధికారి అన్నాడు. తెలంగాణా ఆందోళనలో తమపిల్లలను ఆంధ్ర ప్రాంతంలో చేర్పించుకున్న కొందరు తెలుగు వారు ఇప్పుడిప్పుడే తిరుగా హైదరాబాదుకు తరలించడం జరుగుతున్నది.

శ్రీ చెన్నారెడ్డి వగైరా తెలంగాణా నాయకులను హైకోర్టు విడుదలచేసింది. చెన్నారెడ్డిగారు ఢిల్లీలోనే ప్రకటనలు ప్రారంభించాడు. ఆ ప్రకటనలనుచూస్తే ఆయన వైఖరిలోకూడా మార్పు వచ్చిందా అనిపిస్తుంది. ప్రత్యేక తెలంగాణా వాదనను వదిలేసి, బ్రహ్మానందరెడ్డిగారు పోతే చాలుననే ధ్వని వినిపిస్తుంది. వీరిలో ఈ మార్పు వాస్తవమైతే దానికి కారణాలున్నాయని పరిశీలకులు వూహిస్తున్నారు. తెలంగాణా నాయకుల్లోనే చీలికలొచ్చాయట; చెన్నారెడ్డి–లక్ష్మణ్ బాపూజీగారల మధ్య పూర్తిగా భేదాలు పొడసూపాయట; క్రమంగా తెలంగాణా నాయకుల్లో ప్రత్యేకరాష్ట్రవాదులు బలహీనమై, సమైక్యతావాదుల బలం హెచ్చుతున్నదని అంటున్నారు. శ్రీ కొండాలక్ష్మణ్ కూడా చెన్నారెడ్డిని వదిలేసి, సమైక్యతావాదుల నాయకుడైన మాజీ రివిన్యూమంత్రి వి. బి. రాజు గారితో చేరవచ్చునని వదంతి. వి. బి. రాజు – బొక్కారావుగారలు సమైక్యంగా వ్యవహరిస్తున్నారు; మొన్న ఢిల్లీకిపోయి ప్రధానమంత్రిని కలుసుకొని వచ్చారు.





రెండూరెండు భిన్నశక్తులు!

అంతకుముందు ప్రాంతీయసంఘ సమావేశాన్ని జరిపి, కొన్ని కోర్కెలతో తీర్మానాలు చేశారు. వీరిద్దరూ బ్రహ్మానందరెడ్డిగారు వైదొలగాలనేవారు.

ఇదిట్లావుంటే హైదరాబాదులో మరో వదంతి వ్యాపించింది. రాజమండ్రి జైల్లో చెన్నారెడ్డి – లక్ష్మణ్ గారలు వాగ్వివాదాలకు దిగి, ఘర్షణ కూడా పడ్డారనేది ఆ వదంతి. ఈ వర్గాలవారు చెప్పడంలో వారిద్దరిమధ్య కోపాలు చేతులుకలుపుకునేవరకు కూడా పోయినవని చెప్తున్నారు. ఇంత బాధ్యతాయుతులైన నాయకులు అంత దిగజారుతారా అనేది నమ్మసాధ్యం కాని విషయమే అయినా, నమ్మక

—కొరవ 6 వ పేజీలో

నాణ్యతకు – మన్నికకు ప్రఖ్యాతి గాంచిన
మఫత్‌లాల్ వస్త్రములకు నెల్లూరు పట్టణములో
*** ద్వారక ***
మిల్లువారలచే అనుమతి పొందిన
మఫత్‌లాల్ గ్రూప్‌మిల్సు
ఆథరైజ్డు టెక్స్‌టయిల్ షో రూమ్
ట్రంకురోడ్డు (చంద్రభవన్ ప్రక్కన) నెల్లూరు
దయచేయ ప్రార్థన
ఇది ఒక్కటిమాత్రమే మిల్లులచే అనుమతిపొందినషాపు
ఇచ్చటనే నమ్మకముగా అన్ని వస్త్రములు మిల్లువారు నిర్ణయించిన ధరలకు లభించును.
అన్యదా జరుగు ప్రకటనలు వ్యాపారమునకు మాత్రమే.
నెల్లూరు పట్టణములో "ద్వారక" ఒక్కటిమాత్రమే ప్రప్రథమముగా మిల్లులచే అనుమతి పొందినది.



